మీ కోసం..

కూకట్‌పల్లి సర్కిల్ పారిశుధ్య విభాగం సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ గురించి సమస్యలుంటే సంప్రదించవచ్చు. రోజూ వీధుల్లో స్వీపింగ్ చేయకుంటే, రోజూ చెత్త తరలించకపోయి నా, రోడ్లు, వీధుల వెంబడి చెత్తాచెదారం పేరుకుపోతున్నా సంబంధిత అధికారులు, సిబ్బందికి తెలియజేవచ్చు. సర్కిల్ పరిధిలో ఎస్‌ఎఫ్ఏలు (శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్), ఎస్‌ఆర్‌పీ (శానిటరీ రిసోర్స్ పర్సన్), శానిటరీ జవాన్లు స్పందించకుంటే శానిటరీ వేస్ట్ మేనేజ్‌మెంట్ డీఈఈ వేజెండ్ల శ్రీనివాసరావు-7032318555లో సంప్రదించవచ్చు.

ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ (119)

ఎన్. బుజ్జి, జవాన్	- 9705820221
ఎం. చైతన్య ప్రకాష్	- 8341412417
జి. నవీన్ కుమార్, ఎస్ఎఫ్ఏ	- 9618074129
వి. శ్రీనివాస్ గౌడ్, ఎస్ఎఫ్ఏ	- 7330806371
ఎస్.పి. సంపత్, ఎస్ఎఫ్ఏ	- 9059115554
పి. శ్రీను, ఎస్ఎఫ్ఏ	- 9704067434
టి. రాజు, ఎస్ఎఫ్ఏ	- 9989678732
ఎస్. మల్లేష్, ఎస్ఎఫ్ఏ	- 9573208413
జి. రాము, ఎస్ఎఫ్ఏ	- 9949421184

బాలానగర్ డివిజన్ (120)

డి. నర్సింగ్ రావు, జవాన్	- 9000994021
జె. భోలా శంకర్, ఎస్ఎఫ్ఏ	- 9347173269
వి. పాండు, ఎస్ఎఫ్ఏ	- 8121220716
వీవీఎస్ఎన్ మూర్తి, ఎస్ఎఫ్ఏ	- 9949761255
కె. నాగరాజు, ఎస్ఎఫ్ఏ	- 9912889686
మహేష్ కుమార్, ఎస్ఎఫ్ఏ	- 9000446552

కూకట్‌పల్లి డివిజన్ (121)

మహేందర్, జవాన్	- 9290050897
ఎన్. వినయ్ కాంత్ రెడ్డి, ఎస్ఆర్‌పీ	- 7794036228
ఎం. విజయ కుమార్, ఎస్ఎఫ్ఏ	- 9848157123
కొండల్ రావు, ఎస్ఎఫ్ఏ	- 8885600066
ఎ. దానియేల్, ఎస్ఎఫ్ఏ	- 9985707246
ఖాజా ఖరీంబాబా, ఎస్ఎఫ్ఏ	- 9908823333
జి.స్వామి, ఎస్ఎఫ్ఏ	- 9701519748
ఆర్. సత్తయ్య, ఎస్ఎఫ్ఏ	- 9348637999
బి. రాములు, ఎస్ఎఫ్ఏ	- 9618238697
కె. రవీందర్ నాయక్, ఎస్ఎఫ్ఏ	- 9441565300
ఎ. రవి, ఎస్ఎఫ్ఏ	- 9348666199

వివేకానందనగర్ డివిజన్ (122)

కె. కుమార్, జవాన్	- 8978247594
డి. సుదర్శన్, ఎస్ఎఫ్ఏ	- 8008215886
తులసీదాస్, ఎస్ఎఫ్ఏ	- 9959479089
వై. శ్రీనివాస్, ఎస్ఎఫ్ఏ	- 9393633499
ఎన్. రమేష్ నాయక్, ఎస్ఎఫ్ఏ	- 9347171465

హైదర్‌నగర్ డివిజన్ (123)

ఎన్. సత్యనారాయణ, ఎస్ఆర్‌పీ	- 9652225414
కె. వెంకట్‌రావు, ఎస్ఎఫ్ఏ	- 9704831339
కె. రవీందర్, ఎస్ఎఫ్ఏ	- 9010128572
వి. వెంకట రమణ, ఎస్ఎఫ్ఏ	- 8919750110
కె. భరత్ రాకేష్, ఎస్ఎఫ్ఏ	- 7995002799
కె. శ్రీకాంత్, ఎస్ఎఫ్ఏ	- 8099949959
సంజీవ్‌రావు, ఎస్ఎఫ్ఏ	- 9110755630
ఎన్. గోపాల్, ఎస్ఎఫ్ఏ	- 9618524606
సురేష్, ఎస్ఎఫ్ఏ	- 7799854437

ఆల్విన్‌కాలనీ డివిజన్ (124)

యెల్లయ్య, జవాన్	- 9848213521
జె.ఎ. నాగేశ్వర్ నాయక్, ఎస్ఆర్‌పీ	- 7386627444
మల్లేష్, ఎస్ఎఫ్ఏ	- 8977858373
కె. వెంకట్‌రెడ్డి, ఎస్ఎఫ్ఏ	- 8008754018
ఎన్. జితేందర్, ఎస్ఎఫ్ఏ	- 7207510690

టీజీఎస్‌పీడీసీఎల్
కొండాపూర్ డివిజన్ సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): విద్యుత్ రాకపోకల్లో అంతరాయం, అధిక బిల్లులు, ట్రాన్స్‌ఫార్మర్, న్యూ కనెక్షన్స్, మీటర్ల మార్పిడి ఇతరత్రా ఏ సమస్య ఉన్నా నేరుగా లేదా ఫోన్లలో అధికారులను సంప్రదించవచ్చు. టీజీఎస్‌పీడీసీఎల్ కొండాపూర్ డివిజన్ పరిధిలోని డీఈ, ఏడీఈ, ఏఈలు, ఏఈలు, ఎఫ్‌వోసీ నంబర్లలో అత్యవసరం అయితే 24/7 సంప్రదించవచ్చు. డీఈ రాసూరి శ్యామ్‌కుమార్-7901093676.

కేపీహెచ్‌బీ సబ్ డివిజన్

బి. మాణిక్యాలు, కేపీహెచ్‌బీ ఏడీఈ	- 9490156724
బి. విజయప్రకాష్, కేపీహెచ్‌బీ ఏఈ	- 9440813157
కేపీహెచ్‌బీ సెక్షన్, ఎఫ్‌వోసీ	- 9490153506
ఎస్.భీమా లింగప్ప, బాలాజీనగర్ ఏఈ	- 9440813159
బాలాజీనగర్ సెక్షన్, ఎఫ్‌వోసీ	- 9490610180

కొండాపూర్ సబ్ డివిజన్

సీహెచ్ కమలాకర్‌రెడ్డి, కొండాపూర్ ఏడీఈ	- 8332872867
ఎస్. రంగారెడ్డి, కొండాపూర్ ఏఈ	- 9440813168
కొండాపూర్ సెక్షన్, ఎఫ్‌వోసీ	- 9490153516
ఎస్.రాకేష్‌కుమార్‌గౌడ్, అల్లాపూర్ ఏఈ	- 9491067509
అల్లాపూర్ సెక్షన్, ఎఫ్‌వోసీ	- 7382295953
యు. కిషోర్, వైట్‌ఫీల్డ్ ఏఈ	- 8985538737
వైట్‌ఫీల్డ్ సెక్షన్, ఎఫ్‌వోసీ	- 9490153516

బస్సులు రావడంలేదు!

- ఫతేనగర్‌కు అందని ద్రాక్షలా మారిన ఆర్టీసీ బస్సు
- 15 ఏళ్లుగా బస్సుల కోసం అవస్థలు
- తెలంగాణ రాష్ట్రం వచ్చి ప్రభుత్వాలు మారినా జాడేలేదు
- కాలినడకతో స్థానికుల కష్టాలు..
- పట్టించుకోని అధికారులు

ఫతేనగర్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ ప్రజలకు ఆర్టీసీ బస్సు అందని ద్రాక్షలా మారింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేళ్లు దాటి ప్రభుత్వాలు మారినా ఇప్పటి వరకు ఫతేనగర్‌కు బస్సు సౌకర్యం లేదు.

15 ఏళ్లుగా ఆర్టీసీ బస్సులు లేక అవస్థలు

ఫతేనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ట్రాఫిక్ సమస్యను నియంత్రించేందుకు 15 ఏళ్ల క్రితం ట్రాఫిక్ అధికారులు ఫతేనగర్ బ్రిడ్జి పైనుంచి బల్కంపేట్ వరకు డివైడర్లు ఏర్పాటు చేశారు. దీంతో అప్పటి వరకు జీడిమెట్ల నుంచి సనత్‌నగర్, సనత్‌నగర్ నుంచి ఫతేనగర్ సికింద్రాబాద్, జీడిమెట్ల వైపు వెళ్ళే ఆర్టీసీ బస్సుల రాక పోకలు నిలిచిపోయాయి. అప్పటి నుంచి ఇప్పటివరకు ఆర్టీసీ బస్సుల పైనే ఆధార పడ్డ చిరు వ్యాపారులు, విద్యార్థులు, ఉద్యోగుల పరిస్థితి దారుణంగా మారింది. వందలాది రూపాయలు వెచ్చించి ఆటోల్లో ప్రయాణించాల్సిన పరిస్థితి ఉంది. ఆటోలకు డబ్బులు చెల్లించ లేని వారు బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా, శోభనా బస్టాపు లేదంటే సనత్‌నగర్‌కు కాలినడకన వెళ్లి బస్సులు ఎక్కాల్సి వస్తోంది. కొందరు ఎంఎంటీఎస్ రైళ్ళలో ప్రయాణం చేస్తున్నారు.



ఫతేనగర్ బ్రిడ్జిపై ట్రాఫిక్ అధికారులు ఏర్పాటు చేసిన డివైడర్లు

వినతులను పట్టించుకోని అధికారులు

ఇక్కడి సమస్యను వివరిస్తూ స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ ముద్దాపురం కృష్ణగౌడ్(కార్పొరేటర్‌గా ఉన్నప్పుడు), ప్రస్తుత కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్‌తో కలిసి పలుమార్లు జీడిమెట్ల, కూకట్‌పల్లి డిపో అధికారులను కలిసి పరిస్థితి వివరించినా ఫలితం లేకుండా పోయింది. కనీసం బాలానగర్, ఫతేనగర్ మీదుగా బల్కంపేట నుంచి సికింద్రాబాద్‌కు బస్సులు నడిపితే ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు పెట్టుకున్న అర్జీని కూడా ఆర్టీసీ అధికారులు వీలు పడదని తోసి పుచ్చారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు నగరంలో బస్సులు నడవని ప్రాంతం ఏదైన ఉందంటే ఫతేనగర్ ఒక్కటే అని స్థానికులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి ఫతేనగర్‌కు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని మొరపెట్టుకుంటున్నారు.



ఎక్కడికైన వెళ్లాలంటే ఎంఎంటీఎస్ ఒక్కటే దిక్కు

ఇక్కడంతా పేద ప్రజలే



ఫతేనగర్‌లో నివాసముండే వారంతా పేద ప్రజలే. రోగం వచ్చినా... ఊరు వెళ్లాలన్నా.. కార్లలో వెళ్లలేని పరిస్థితి. ఎక్కడో మారు మూల గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తున్న అధికారులు నగరం నడిఒడ్డున ఉన్న ఫతేనగర్‌కు 15 ఏళ్ల నుంచి బస్సు సౌకర్యం కల్పించకపోవడం సిగ్గు చేటు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

\- జీ. ప్రవీణ్‌కుమార్, స్థానికుడు, ఫతేనగర్

ఊరికి వెళ్లాలంటే అవస్థలు



బస్సు సౌకర్యం లేక పోవడంతో ఊరికి వెళ్లాలన్నా, నగరానికి వెళ్లాలన్నా చంటి బిడ్డలను చంకనేసుకొని కిలోమీటర్ల మేర నడిచి అవస్థలు పడాల్సి వస్తోంది. ఆర్టీసీ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఫతేనగర్‌కు బస్సులు వచ్చేలా చర్యలు చేపట్టాలి.

\- పుష్ప, కార్మికురాలు, ఫతేనగర్

బ్రిడ్జి నిర్మాణ పనులు ఆగిపోవడంతో..



ఫతేనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందనే కారణంతో ఆర్టీసీ అధికారులు బస్సులను నిలిపివేశారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఫతేనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కోసం అన్ని అనుమతులు వచ్చాయి. నిధులు కూడా మంజూరయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయని కారణంగా పనులు ఆగిపోయాయి. బ్రిడ్జి పూర్తయితే తప్ప బస్సులు వచ్చే పరిస్థితి లేదని పరోక్షంగా అధికారులు చెబుతున్నారు. 15 ఏళ్లుగా ఆర్టీసీ సౌకర్యం లేక అల్లాడుతున్న ఫతేనగర్ ప్రజల కోసం ఆర్టీసీ అధికారులు ప్రత్యామ్నాయం ఆలోచించి బస్సు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

\- పండాల సతీష్‌గౌడ్, కార్పొరేటర్ ఫతేనగర్ డివిజన్



కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.41, వంకాయ రూ.35, బెండకాయ రూ.40, పచ్చి మిర్చి రూ.28, బజ్జి మిర్చి రూ.40, కాకర కాయ రూ.26, బీరకాయ రూ.45, క్యాబేజీ రూ.26, బీన్స్ రూ.35, క్యారెట్ రూ.40, గోబి పువ్వు రూ.23, దొండకాయ రూ.28, చిక్కుడు కాయ రూ.50, గోరు చిక్కుడు రూ.28, బీట్ రూట్ రూ.43, క్యాప్సికం రూ.45, ఆలుగడ్డ రూ.35, కీర రూ.15, దోసకాయ రూ.18, సొర కాయ రూ.20, పొట్లకాయ రూ.18, కంద రూ.50, ఉల్లిపొరక రూ.50, ఉల్లిగడ్డ రూ.54, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.7-8, చామగడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.50-60, మునగ కాయలు రూ.14-16, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.160, వెల్లుల్లి రూ.400, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.60, కరివేపాకు రూ.70, పర్వల్ రూ.45, పల్లికాయ రూ.65, లోబా రూ.30, ఆ కాకరకాయ రూ.100. పైన పేర్కొన్న ధరలు శనివారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేసీఆర్ పాలనలోనే రాష్ట్రాభివృద్ధి

హైదర్‌నగర్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న దీక్ష దివస్ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్- మల్కాజిగిరి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్లతో కలిసి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నో ఏళ్ల నుంచి అభివృద్ధికి నోచుకోక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఎందరో నాయకులు ఉద్యమాలు చేశారని, తన ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసి రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు తెలంగాణ రాష్ట్రం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు, అసెంబ్లీలో కేసీఆర్ మాట్లాడిన మాటలకు ఆకర్షితుడైన బీఆర్ఎస్ పార్టీలో చేరానన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దేశంలోనే అగ్రగామిగా నిలిపారని కొనియాడారు. దీక్షదివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వివేకానంద, మల్లారెడ్డి, రాజశేఖరరెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ స్వామిగౌడ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



మేడ్చల్ దీక్షా దివస్ వేదిక వద్ద కార్పొరేటర్ నర్సింహ్మా యాదవ్‌తో సీనియర్ నాయకులు నరేందర్‌గౌడ్, హరినాథ్, లలిత, సంతోషి, తదితరులు

\- ఓల్డుబోయినపల్లి, నవంబరు 29(ఆంధ్రజ్యోతి)



దీక్ష దివస్ కార్యక్రమంలో పాల్గొనేందుకు కార్పొరేటర్ నర్సింహయాదవ్ నివాసానికి తరలి వచ్చిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

\- ఓల్డుబోయినపల్లి, నవంబరు 29(ఆంధ్రజ్యోతి)



మూసాపేట్ నుంచి మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ కార్యక్రమానికి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

\- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 29(ఆంధ్రజ్యోతి)

కూతురి ప్రసవం కోసం వెళ్తే ఇల్లు గుల్ల

- జయానగర్‌లో 820 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 2 లక్షలు చోరీ

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కూతురు ప్రసవం కోసం వెళ్తే ఇల్లు గుల్ల చేసిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితులు మధుసూదన్‌రావు, సంధ్యారాణి దంపతులు, డీఐ వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం.. జయానగర్‌లో బిల్డర్ మధుసూదన్‌రావు తన భార్యతో కలిసి సీతా ప్యాలెల్ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నంబర్ 301లో నివాసం ఉంటున్నారు. నెలరోజులుగా మియాపూర్‌లో ఉండే తన కూతురు ప్రసవం కోసం వెళ్లి సంధ్యారాణి అక్కడే ఉంటుండగా.. మధుసూదన్‌రావు మాత్రం అప్పుడప్పుడు వచ్చి వెళ్తుండేవారు. ఇదే క్రమంలో గురువారం సాయంత్రం కూడా మధుసూదన్‌రావు ఇంటికి వచ్చి వెళ్లాడు. శుక్రవారం ఉదయం 'మీ ఇంట్లో ఎవరో దొంగలు పడ్డారని,' ఇంటి డ్రైవర్ చెప్పడంతో వారు ఇద్దరు హుటాహుటీనా ఇంటికి వచ్చి చూశారు. బీరువా తాలం చెవి తీసుకొని అందులోని 820 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక డైమండ్ నెక్లెస్, రూ. 2లక్షల నగదు పోయాయని కూకట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో డీఐ వెంకటేశం తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వచ్చి బాధితుల నుంచి వివరాలు సేకరించారు. గురువారం రాత్రి 11.47 నిమిషాల సమయంలో ఇద్దరు వ్యక్తులు ఎటువంటి ఆనవాళ్లు కనిపించకుండా స్వెటర్‌లు ధరించి ఫుల్‌గా దుస్తులు ధరించి అపార్ట్‌మెంట్‌లోకి వచ్చినట్లు సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా గుర్తించారు. బీరువా తాళం పగుల గొట్టకుండా తాళం చెవితో ఓపెన్ చేసి, బంగారు ఆభరణాలు, నగదు తీసుకెళ్లిన దొంగలు వెండిని మాత్రం తీసుకోకపోవడం గమనార్హం. ఇది ఇలా ఉండగా.. నేను ఎక్కడ తాళం పెట్టానో తెలుసుకొని దొంగలు తాళం చెవి ద్వారా బీరువా తెరిచారని బాధితురాలు చెప్పింది. దీంతో నిజంగా దొంగల పనేనా? లేక ఎవరైనా బాగా తెలిసిన వ్యక్తులే చోరీకి పాల్పడ్డారా అన్నది సస్పెన్షన్. మెయిన్ డోర్ లాక్ మాత్రం బ్రేక్ చేయడంతో పోలీసులు ఈ కేసును సీరియస్‌గా తీసుకున్నారు. దొంగల ఆచూకీ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీం, ఇతర విభాగాల సహాయం తీసుకొని త్వరలో కేసును ఛేదిస్తామని డీఐ చెప్పారు.

బాలికతో అసభ్యకర ప్రవర్తన.. రౌడీషీటర్‌కు జైలు

బంజారాహిల్స్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో అక్కాచెల్లెళ్లతో అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు వారిపై దాడి చేసిన రౌడీషీటర్‌కు ఐదేళ్ల జైలు శిక్ష, రూ.పది వేల జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బాలిక తన సోదరి, తల్లితో కలిసి ఓ ఇంట్లో నివాసముంటుంది. 2019 మే 26 అక్కాచెల్లెళ్లు తన స్నేహితురాలు ఇంట్లో ఉండగా పక్కనే ఉండే రౌడీషీటర్ కొడాలి లక్ష్మణ్ అలియాస్ లచిల్ మద్యం మత్తులో వచ్చి అసభ్యంగా ప్రవర్తించాడు. బాలిక విషయాన్ని తల్లికి చెప్పేందుకు ఫోన్ చేస్తుండగా దాన్ని లాక్కొని పగులకొట్టాడు. అనంతరం బాలికను కడుపుపై కొట్టాడు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన బాలిక సోదరిపై సైతం చెయి చేసుకుని, వారి స్నేహితురాలిని బెదిరించడంతో పాటు దాడి చేసేందుకు యత్నించాడు. దీంతో బాలిక రహ్మత్‌నగర్‌లోని అప్పటి ఔట్‌పోస్టు వెళ్లి ఫిర్యాదు చేసింది. జూబ్లీహిల్స్ ఎస్ఐ రామకృష్ణ లక్ష్మణ్‌ను అదుపులోకి తీసుకొని పోక్సో చట్టంతో పాటు వివిధ సెక్షన్‌ల కింద కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో కేసును విచారించిన న్యాయస్థానం నిందితుడికి శిక్ష విధించింది.

ఎల్ఓసీ పత్రాలు పంపిణీ

హైదర్‌నగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): బేగంపేట డివిజన్‌కు చెందిన వెంకటేష్‌రెడ్డి యాక్సిడెంట్ అవడంతో నిమ్స్ హాస్పటల్‌లో చేరి చికిత్స పొందాడు. అనంతరం ఆస్పత్రి బిల్లుల కోసం సీఎం రిలీఫ్‌ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో అతడికి రూ.2.50లక్షలు మంజూరు కావడంతో శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు మంజూరి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అరుణ్, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ లక్ష్మయ్య, సాధు ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్‌ఫండ్ మంజూరు పత్రం అందజేస్తున్న బండి రమేష్, వెంకటేశ్వరరావు

ఆర్టీసీ డిపోలో ముగిసిన కార్తీక వనభోజనాలు

ఫతేనగర్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో కార్తీక వనభోజాలు సందడిగా ముగిశాయి. రెండు రోజుల పాటు కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో ఆవరణలో నిర్వహించిన ఈ వేడుకలో కూకట్‌పల్లి డివిజన్ డీఆర్ఎం కవిత రూపల, డిపో డీఎం హరి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, అసిస్టెంట్ ఇంజనీర్ రాజేశ్వరీ, వెల్ఫేర్ కమిటీ మెంబర్లు లక్ష్మీ, శ్రీనివాస్, గౌతమీ, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో కార్తీక మనభోజనాల కార్యక్రమంలో డీఆర్ఎం కవితరూపల, డిపో డీఎం హరి తదితరులు

నేడు డీసీ హరిక్రిష్ణయ్య ఉద్యోగ విరమణ

- తదుపరి డీసీ ఎవరనేదానిపై ఉత్కంఠ

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ హరి క్రిష్ణయ్య శనివారం ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఇక్కడ ఆయన తక్కువ కాలమే పనిచేసినా కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి నియోజకవర్గాల పరిధిలో ప్రజాప్రతినిధులు, ప్రజల మన్ననలు పొందారు. అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ తనకు అప్పగించిన పనిని చాకచక్యంగా పూర్తిచేస్తారనే పేరు సంపాదించారు. తన చివరి పనిదినం వరకు కూడా సెలవురోజుల్లో సైతం సమగ్రకుటుంబ సర్వేలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా తను పనిచేస్తూ ఉద్యోగుల చేత పనిచేయించారని చెప్పొచ్చు. హరి క్రిష్ణయ్యకు ఘనంగా వీడ్కోలు పలికేందుకు ఉద్యోగులు, సిబ్బంది మూసాపేట్‌లోని దేవీగ్రాండ్‌లో శనివారం మధ్యాహ్నం సమావేశం ఏర్పాటు చేశారు. తదుపరి డీసీ ఎవరనేది ఇంకా సస్పెన్షన్‌లోనే ఉంది. ఇక్కడ ఎవరు వచ్చినా ఇద్దరు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో పాటు బీజేపీ ఎంపీల సూచనలు, సలహాలు కూడా పరిగణలోకి తీసుకోవాల్సిందే. మూడు పార్టీల ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులను సమన్వయం చేసుకుంటూ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లగలిగే సమర్థవంతమైన డిప్యూటీ కమిషనర్ ఎవరు అనేది ఒకటి, రెండు రోజుల్లో తెలియనుంది.

మ్యాన్‌హోళ్ల మూతలపై కంకర తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ప్యాచ్‌వర్క్‌ల పేరుతో మిక్స్‌డ్ తారు కంకరను ఎక్కడ పడితే అక్కడ పోయడంవల్ల కలిగే నష్టాలపై శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'లో 'మ్యాన్‌హోళ్లను మూసేస్తూ..' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సమగ్రకుటుంబ సర్వే బాధ్యతలు అప్పగించడంతో ఐఆర్‌టీ (ఇన్‌స్టెంట్ రిపేర్ టీమ్) పర్యవేక్షించలేకపోయారు. మ్యాన్‌హోళ్లపై మిక్స్‌డ్ కంకర పోయడంతో భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తుతాయని అధికారులు కూడా ఒప్పుకొన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఇంజనీరింగ్ విభాగం అధికారులు వెంటనే సంబంధిత ఏజెన్సీ చేత మ్యాన్‌హోళ్ల దగ్గర కంకర తొలగించి, అరకొరగా వేసి ప్యాచ్ వర్క్‌లను సరిచేశారు. దిబ్బలుగా పోసిన కంకర అవసరం మేరకు ఉంచి మిగతా దాన్ని వేరేచోటకు తరలించారు. కూలీలతో పనిచేసిన అనంతరం రోలర్‌తో చదునుచేయడంతో ఆ మార్గంలో రాకపోకలకు ఎలాంటి ఆటంకం లేకుండా ఉందని చెప్పొచ్చు. 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన రోజునే అధికారులు సమస్యను గుర్తించి పని చేశారని రవీంద్రభారతి, భాష్యం స్కూల్స్ పిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.



మ్యాన్‌హోల్‌పై వేసిన కంకరను తొలగిస్తున్న కార్మికులు

ఖోఖోలో రాణిస్తున్న వినీత

- అంతర్జాతీయ స్థాయి పోటీల్లో బంగారు పథకం

బాలానగర్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): బాలానగర్ హెచ్ఏఎల్‌కు చెందిన వినీత ఖోఖోలో రాణిస్తూ అంతర్జాతీయ స్థాయికి ఎంపికైంది. ఇటీవల నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయ ఖోఖో పోటీలలో పాల్గొని మొదటి స్థానంలో నిలిచి బంగారు పథకం సాధించి అందరి మన్ననలు, ప్రశంసలు పొందుతోంది.

నగరానికి వలస..

మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం మన్నెగూడెం తండాకు చెందిన ఎస్.గోపాల్‌నాయక్, శారద దంపతులకు ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ నలుగురిలో మొదటి కూతురు వినీత. తండ్రి ప్రస్తుతం బాలానగర్ హెచ్ఏఎల్‌లో కార్మికుడిగా పని చేస్తున్నాడు. 10వ తరగతి వరకు హెచ్ఏఎల్ సెకండరీ స్కూల్లో విద్యను అభ్యసించిన వినీత 6వ తరగతి నుంచి ఖోఖో పోటీల్లో పాల్గొంటూ వచ్చింది. సిద్దిపేట, నిర్మల్, వరంగల్ జిల్లాలతో పాటు పలు జిల్లాలో జరిగిన జిల్లాస్థాయి పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరుస్తూ జాతీయ స్థాయికి ఎంపికైంది.



వినీతను అభినందిస్తున్న మాజీ మంత్రి కేటీఆర్

ప్రిన్సిపల్, ఫిజికల్ టీచర్ల ప్రోత్సాహం..

హెచ్ఏఎల్‌లో టెన్త్ పూర్తి చేసి కొంపల్లిలోని ఇగ్నైట్ ఐఏఎస్ అకాడమీలో ఇంటర్ పాసైన వినీత ప్రస్తుతం సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లి కస్తూరిబా గాంధీ డిగ్రీ, పీజీ కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. ఖోఖోలో వినీత ప్రతిభను గుర్తించిన కస్తూరిబా కళాశాల ప్రిన్సిపల్ డా. రాజశ్రీ, ఫిజికల్ డైరెక్టర్ ఎన్‌సీసీ డిపార్టుమెంట్ హెడ్ జయశీల వినీతకు హకీంపేట ఖోఖో కోచ్ దేవపూజ మమత వద్ద కోచింగ్ ఇప్పించారు. అనంతరం నేపాల్‌లో జరిగిన ఇండోనేపాల్ ఇంటర్‌నేషనల్ రూరల్ గేమ్స్‌లో వినీత పాల్గొని బంగారు పతకం సాధించింది. వివిధ రాష్ట్రాలకు చెందిన 12 మంది క్రీడాకారులు పోటీలో పాల్గొనగా వినీత ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని దక్కించుకుంది. ఖోఖోలో రాణిస్తున్న వినీతను మాజీ మంత్రి కేటీఆర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్, ఫతేనగర్ డివిజన్ కోఆర్డినేటర్ సురేందర్ నాయుడు అభినందించారు. త్వరలో థాయ్‌లాండ్‌లో జరుగబోయే ఇంటర్నేషనల్ పోటీల్లో గెలిచి బంగారు పథకం సాధించాలన్నారు.



నేపాల్‌లో సాధించిన కప్పు, గోల్డు మెడల్‌తో వినీత

కలెక్టర్ కావాలని ఉంది

నన్ను అభినందించి ఆశీర్వదిస్తున్న పెద్దలకు కృతజ్ఞతలు. నా తల్లితండ్రులు అందించిన ప్రోత్సాహంతోనే నేను ఇంతవరకు రాగలిగాను. హెచ్ఏఎల్ సెకండరి స్కూల్ పీఈటీ గుర్జీత్‌సింగ్ నాకు స్ఫూర్తి, ఐఏఎస్ చదివి కలెక్టర్ కావాలన్నది నాల కల. అందుకే పట్టుదలతో చదువుతున్నాను. - వినీత

వినీత ఆకాంక్షను నెరవేర్చేందుకు కృషి



చదువుతో పాటు ఖోఖోలో మా బిడ్డ ప్రతిభను కనబరచడం ఆనందంగా ఉంది. మాకు, తెలంగాణ రాష్ట్రానికి గుర్తింపు తెస్తున్న వినీత ఆకాంక్షను నెరవేర్చేందుకు ఎన్ని కష్టాలైన పడుతాం. ఆమెను పెద్దలు అభినందించి ఆశీర్వదిస్తుంటే మాకెంతో ఆనందంగా ఉంది.

\- వినీత తల్లితండ్రులు (గోపాల్‌నాయక్, శారద)

అక్రమ నిర్మాణాలపై ఉదాసీనత ఎందుకు?

- డీసీకి ఈడబ్ల్యూఎస్ నివాసితుల ఫిర్యాదు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపు, మూడో రోడ్డు పరిసర ప్రాంతాల్లోని ఈడబ్ల్యూఎస్ (ఎకనామికల్ వీకర్ సెక్షన్) 66.66 గజాల్లో ఐదు, ఆరు, ఏడు అంతస్తులు నిర్మిస్తున్నా పట్టించుకోరా? కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను ఆపకుండా ఉదాసీతన వ్యవహరించడం ఉన్న అంతర్యం ఏంటి? అని ఈడబ్ల్యూఎస్ నివాసితులు శుక్రవారం జీహెచ్ఎంసీ మూసాపేట్ సర్కిల్ డీసీకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ప్రమాదకరంగా తక్కువ స్థలంలో పేక మేడలు నిర్మించి హాస్టల్స్‌కు ఇవ్వడంవల్ల ఆ ప్రాంతంలో నివాసం ఉండే మేము మా ఆడవారు ఇళ్లల్లో నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొందన్నారు. డ్రైనేజీ బ్లాక్, అంబులెన్స్, నీటి ట్యాంకర్ వచ్చే పరిస్థితి లేకుండా గల్లీల్లో నిర్మాణాలు చేస్తుంటే మీరు ఎందుకు చర్యలు తీసుకోకుండా మౌనం వహిస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో మొబిన్, సుభాష్, హరిబాబు, రాజు, అనిల్‌కుమార్, విజయ్‌కుమార్, అజయ్‌కుమార్, రఘు తదతరులు ఉన్నారు.


నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

వివేకానందనగర్‌లో దీక్షా దివస్

హైదర్‌నగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ అధిష్ఠానం పిలుపు మేరకు వివేకానందనగర్ డివిజన్‌లో పార్టీ కార్యాలయం వద్ద దీక్షా దివస్‌ను కార్పొరేటర్ రోజాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాయకులతో కలిసి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంబీపూర్ రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎర్రబెల్లి సతీష్‌రావు ఆధ్వర్యంలో ఆల్విన్‌కాలనీ డివిజన్ నుంచి దుండిగల్ దీక్షా దివస్ కార్యక్రమానికి తరలివెళ్తున్న నాయకులు

కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషి

● కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్


కాలనీ వాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

గచ్చిబౌలి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ నెహ్రూనగర్, గోపీనగర్‌లో కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ శుక్రవారం పర్యటించారు. కాలనీల వాసులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ భాస్కర్, ఎలక్ట్రికల్ నల్లగండ్ల సెక్షన్ లైన్‌ఇన్‌స్పెక్టర్ శ్యామ్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కూతురి ప్రసవం కోసం వెళ్తే ఇల్లు గుల్ల

● జయానగర్‌లో 820 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 2 లక్షలు చోరీ

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కూతురు ప్రసవం కోసం వెళ్తే ఇల్లు గుల్ల చేసిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితులు మధుసూదన్‌రావు, సంధ్యారాణి దంపతులు, డీఐ వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం.. జయానగర్‌లో బిల్డర్ మధుసూదన్‌రావు తన భార్యతో కలిసి సీతా ప్యాలెల్ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నంబర్ 301లో నివాసం ఉంటున్నారు. నెలరోజులుగా మియాపూర్‌లో ఉండే తన కూతురు ప్రసవం కోసం వెళ్లి సంధ్యారాణి అక్కడే ఉంటుండగా.. మధుసూదన్‌రావు మాత్రం అప్పుడప్పుడు వచ్చి వెళ్తుండేవారు. ఇదే క్రమంలో గురువారం సాయంత్రం కూడా మధుసూదన్‌రావు ఇంటికి వచ్చి వెళ్లాడు. శుక్రవారం ఉదయం 'మీ ఇంట్లో ఎవరో దొంగలు పడ్డారని,' ఇంటి డ్రైవర్ చెప్పడంతో వారు ఇద్దరు హుటాహుటీనా ఇంటికి వచ్చి చూశారు. బీరువా తాలం చెవి తీసుకొని అందులోని 820 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక డైమండ్ నెక్లెస్, రూ. 2లక్షల నగదు పోయాయని కూకట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో డీఐ వెంకటేశం తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వచ్చి బాధితుల నుంచి వివరాలు సేకరించారు. గురువారం రాత్రి 11.47 నిమిషాల సమయంలో ఇద్దరు వ్యక్తులు ఎటువంటి ఆనవాళ్లు కనిపించకుండా స్వెటర్‌లు ధరించి ఫుల్‌గా దుస్తులు ధరించి అపార్ట్‌మెంట్‌లోకి వచ్చినట్టు సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా గుర్తించారు. బీరువా తాళం పగుల గొట్టకుండా తాళం చెవితో ఓపెన్ చేసి, బంగారు ఆభరణాలు, నగదు తీసుకెళ్లిన దొంగలు వెండిని మాత్రం తీసుకోకపోవడం గమనార్హం. ఇది ఇలా ఉండగా.. నేను ఎక్కడ తాళం పెట్టానో తెలుసుకొని దొంగలు తాళం చెవి ద్వారా బీరువా తెరిచారని బాధితురాలు చెప్పింది. దీంతో నిజంగా దొంగల పనేనా? లేక ఎవరైనా బాగా తెలిసిన వ్యక్తులే చోరీకి పాల్పడ్డారా అన్నది సస్పెన్స్. మెయిన్ డోర్ లాక్ మాత్రం బ్రేక్ చేయడంతో పోలీసులు ఈ కేసును సీరియస్‌గా తీసుకున్నారు. దొంగల ఆకూకీ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీం, ఇతర విభాగాల సహాయం తీసుకొని త్వరలో కేసును చేధిస్తామని డీఐ చెప్పారు.

బాలికతో అసభ్యకర ప్రవర్తన.. రౌడీషీటర్‌కు జైలు

బంజారాహిల్స్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో అక్కాచెల్లెళ్లతో అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు వారిపై దాడి చేసిన రౌడీషీటర్‌కు ఐదేళ్ల జైలు శిక్ష, రూ.పది వేల జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బాలిక తన సోదరి, తల్లితో కలిసి ఓ ఇంట్లో నివాసముంటుంది. 2019 మే 26 అక్కాచెల్లెళ్లు తన స్నేహితురాలు ఇంట్లో ఉండగా పక్కనే ఉండే రౌడీషీటర్ కొడాలి లక్ష్మణ్ అలియాస్ లచిల్ మద్యం మత్తులో వచ్చి అసభ్యంగా ప్రవర్తించాడు. బాలిక విషయాన్ని తల్లికి చెప్పేందుకు ఫోన్ చేస్తుండగా దాన్ని లాక్కొని పగులకొట్టాడు. అనంతరం బాలికను కడుపుపై కొట్టాడు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన బాలిక సోదరిపై సైతం చెయి చేసుకుని, వారి స్నేహితురాలిని బెదిరించడంతో పాటు దాడి చేసేందుకు యత్నించాడు. దీంతో బాలిక రహ్మత్‌నగర్‌లోని అప్పటి ఔట్‌పోస్టు వెళ్లి ఫిర్యాదు చేసింది. జూబ్లీహిల్స్ ఎస్ఐ రామకృష్ణ లక్ష్మణ్‌ను అదుపులోకి తీసుకొని పోక్సో చట్టంతో పాటు వివిధ సెక్షన్‌ల కింద కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో కేసును విచారించిన న్యాయస్థానం నిందితుడికి శిక్ష విధించింది.

ఉరేసుకొని గృహిణి ఆత్మహత్య


స్రవంతి (ఫైల్)

చందానగర్, నవంబరు29 (ఆంధ్రజ్యోతి): వేధింపులు తాళలేక మానసిక కుంగి ఓ మహిళ ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడిన ఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శంకర్‌నగర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..శంకర్‌నగర్‌లో నివాసం ఉండే స్రవంతి(35), నర్సింగ్‌రావు భార్యాభర్తలు. కొద్దిరోజులుగా స్రవంతిని భర్త, కుటుంబసభ్యులు మానసికంగా వేధింపులకు గురిచేశారు. తట్టుకోలేక గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. చనిపోయే ముందు మృతురాలు రెండుసార్లు తన సోదరుడికి ఫోన్ చేయగా స్పందించలేదు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

గోపన్‌పల్లి చెరువులో గుర్తుతెలియని ఓ వ్యక్తి మృతదేహం లభించింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి వయసు సుమారు 35-40ఏళ్లు ఉంటాయని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

సర్వదేవతా మూర్తుల నిలయం

● భక్తుల కోర్కెలను తీర్చే పుణ్యక్షేత్రం
● దీప్తిశ్రీనగర్ కాలనీలోని శ్రీధర్మపురిక్షేత్రం


దీప్తిశ్రీనగర్‌లోని శ్రీధర్మపురి క్షేత్రంలోని విజయదుర్గాదేవి అమ్మవారు

మియాపూర్,నవంబరు29(ఆంధ్రజ్యోతి): శ్రీధర్మపురి క్షేత్రం.. ఉత్సవాలు, పండుగలు, దేవాతామూర్తుల కల్యాణోత్సవం అప్పుడే కాకుండా నిత్యం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. నాడు అనేక గ్రామీణ ప్రాంతాలకు శివారులోని ఓ కొండపై పచ్చటి పొలాల మధ్య వెలసిన విజయదుర్గాదేవి ఆలయం నేడు సకల దేవతామూర్తులకు నిలయంగా మారింది. అదే హైటెక్‌సిటీకి కూతవేటు దూరంలో ముంబై జాతీయ రహదారికి సమీపంలోని దీప్తిశ్రీనగర్ కాలనీలో ఉన్న ఈ శ్రీధర్మపురి క్షేత్రం భక్తుల కోర్కెలను తీర్చే క్షేత్రంగా ప్రసిద్ధి పొందింది.

ఆలయాల సమాహారం..

ఈ క్షేత్రంలో దుర్గారామలింగేశ్వరస్వామి, జ్ఞానసరస్వతి ఆలయం, వారాహిదేవి, పెద్దమ్మతల్లి, స్పటిక లింగాలయం, పద్మావతి కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం, షిరిడీ సాయిబాబా ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయం, అయ్యప్పస్వామి ఆలయం, గాయత్రిదేవి ఆలయం ఉన్నాయి. నవగ్రహ పూజ మందిరం, యాగశాలలు అందుబాటులో ఉన్నాయి. భక్తులు నిత్యం పెద్ద సంఖ్యలో ఆలయాలను దర్శించుకొని పూజలు చేస్తుంటారు. నిత్యం భక్తులు దీపోత్సవాలు, కోలాట నృత్యాలతో ఈ క్షేత్రం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది.

ఆచార వ్యవహారాలకు అనుగుణంగా పూజలు..

హైదవ, తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు, అన్ని రాష్ట్రాల ప్రజల ఆచార వ్యవహారాలకు అనుగుణంగా వేదమంత్రోచ్ఛరణతో వేదబ్రాహ్మణులు ఇక్కడ పూజలు నిర్వహిస్తారు.

భక్తుల కోసం కల్యాణ మండపం..

భగవంతుడి సన్నిధిలో వివాహం చేసుకోవడానికి కావాల్సిన అన్ని వసతులతో పాటు కలాణ్య మండపం భక్తులకు అందుబాటులో ఉంది. ఇక్కడ అయుర్వేద వైద్యశాల కూడాఉంది.

భక్తుల కోసం పలు సదుపాయాలు..

శ్రీధర్మపురి క్షేత్రంలో నారారాయణ స్వామి పేరుతో నిత్యాన్నదనం, భక్తులకు విశ్రాంత గదులు, అంతర్జాతీయ యోగా కేంద్రం, చిన్నారులు ఆడుకునేందుకు పార్కులు, కార్తీక వనభోజనాలు వంటి కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా వనసమారాధన కేంద్రం అందుబాటులో ఉంది. ఇక్కడ కూచిపూడి, భరతనాట్యంలో శిక్షణ ఇస్తారు. సామాన్యుల నుంచి ఎన్‌ఆర్‌ఐలు సైతం దర్శించుకునే ఈ క్షేత్రంలో గరికిపాటి, చాగంటి ఆధ్యాత్మిక ప్రవచనాలతో భక్తులు తరిస్తున్నారు. ప్రఖ్యాత ఆధ్యాత్మిక వేత్తలు ఈ క్షేత్రాన్ని దర్శిస్తుంటారు.


శ్రీధర్మపురి క్షేత్రం

భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు..

వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. పెద్దమ్మతల్లి, విజయదుర్గాదేవి ఆలయాలతో ప్రారంభమైన శ్రీధర్మపురి క్షేత్రం నిత్యం వేదమంత్రాల ఉచ్చారణతో దేవతామూర్తుల ప్రత్యేక పూజలతో విరాజిల్లుతోంది. హైదవ సంస్కృతి, ప్రపంచ శాంతికి కృషి చేస్తున్న గురువులను పిలిచి సన్మానిస్తున్నాం. మరుగునపడిన ఆలయాలకు పునర్జీవం కల్పిస్తున్నారు.

- ఆలయ ట్రస్టీ గొట్టిపాటి సత్యవాణి


అయ్యప్పస్వామికి పూజలు చేస్తున్న జగదీశ్వర్‌గౌడ్

అయ్యప్పస్వాములకు నిత్యాన్నదానం ప్రారంభం

మియాపూర్,నవంబరు29(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట డివిజన్ జనప్రియ సాయిబాబా ఆలయంలో ప్రతి ఏడాది మాదిరిగానే శుక్రవారం నుంచి అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదాన కార్యక్రమం మొదలైంది. కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ స్వామివారికి పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వేలాది మంది స్వాములకు నిత్యాన్నదానం చేస్తున్నందుకు నిర్వాహకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ లేబర్‌సెల్ ఛైర్మన్ నల్ల సంజీవరెడ్డి, బాలిగ్ యాదగిరిగౌడ్, కృష్ణముదిరాజ్, ప్రవీణ్‌గౌడ్, శేఖర్ ముదిరాజ్, ప్రవీణ్, పద్మరావు, లక్ష్మణ్, ఆంజనేయులు యాదవ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.


భీముని కుంటచెరువును పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, ఇరిగేషన్, ఇంజనీరింగ్ అధికారులు

జలవాయు విహార్‌కాలనీ అభివృద్ధికి కృషి

● కార్పొరేటర్ నార్నె

హైదర్‌నగర్,నవంబరు29(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ జలవాయు విహార్ కాలనీలో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులతో పాటు భీముని కుంటచెరువును అధికారులతో కలిసి శుక్రవారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డివిజన్ సంతులిత, సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామన్నారు. దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని, అదేవిధంగా అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. జలవాయు విహార్, హెచ్‌ఎంటీహిల్స్, హెచ్‌ఎంటీ శాతవాహన నగర్ కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు భీముని కుంట చెరువులో కలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, పైపులైన్ ద్వారా మురుగునీరు మళ్లింపు చర్యలు చేపట్టి కలుషిత నీరు చెరువులో కలవకుండా చూస్తామన్నారు.

ఎలక్ట్రానిక్ వేస్టేజ్‌తో నష్టం అపారం



కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు

రాయదుర్గం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఏటా 2.6 మిలియన్ టన్నుల ఎలక్ట్రానిక్ వేస్టేజ్ ఉత్పత్తి కావడం వలన భూమి, సముద్రాలు, నదులు, చెరువులు కలుషితం అవుతున్నాయని డాక్టర్ భక్తియార్ చౌదరి అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో ఇన్నోవేషన్స్ ఇన్ ఇంజనీరింగ్ టెక్నాలజీ పై రెండు రోజులుగా జరుగుతున్న అంతర్జాతీయ సమావేశంలో శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచానికి ఎలక్ట్రానిక్ వేస్టేజ్ ద్వారా జరుగుతున్న నష్టం అపారంగా ఉందన్నారు. అత్యధికంగా మొక్కలను నాటి వృక్ష సంపదను పెంచితేనే భూతాపం నుంచి రక్షించుకోగలమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బీవీఆర్‌తో పాటు పలువురు ప్రతినిధులు, పరిశోధకులు పాల్గొన్నారు.

ఖోఖోలో రాణిస్తున్న వినీత

• అంతర్జాతీయ స్థాయి పోటీల్లో బంగారు పథకం


వినీతను అభినందిస్తున్న మాజీ మంత్రి కేటీఆర్

బాలానగర్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): బాలానగర్ హెచ్‌ఏఎల్‌కు చెందిన వినీత ఖోఖోలో రాణిస్తూ అంతర్జాతీయ స్థాయికి ఎంపికైంది. ఇటీవల నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయ ఖోఖో పోటీలలో పాల్గొని మొదటి స్థానంలో నిలిచి బంగారు పథకం సాధించి అందరి మన్ననలు, ప్రశంసలు పొందుతోంది.

నగరానికి వలస..

మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం మన్నెగూడెం తండాకు చెందిన ఎన్.గోపాల్‌నాయక్, శారద దంపతులకు ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ నలుగురిలో మొదటి కూతురు వినీత. తండ్రి ప్రస్తుతం బాలానగర్ హెచ్‌ఏఎల్‌లో కార్మికుడిగా పని చేస్తున్నాడు. 10వ తరగతి వరకు హెచ్‌ఏఎల్ సెకండరీ స్కూల్లో విద్యను అభ్యసించిన వినీత 6వ తరగతి నుంచి ఖోఖో పోటీల్లో పాల్గొంటూ వచ్చింది. సిద్దిపేట, నిర్మల్, వరంగల్ జిల్లాలతో పాటు పలు జిల్లాలో జరిగిన జాల్లాస్థాయి పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరుస్తూ జాతీయ స్థాయికి ఎంపికైంది.

ప్రిన్సిపల్, ఫిజికల్ టీచర్ల ప్రోత్సాహం..

హెచ్‌ఏఎల్‌లో టెన్త్ పూర్తి చేసి కొంపల్లిలోని ఇగ్నైట్ ఐఏఎస్ అకాడమీలో ఇంటర్ పాసైన వినీత ప్రస్తుతం సికింద్రాబాద్ వెస్ట్ మారెడ్‌పల్లి కస్తూరిబా గాంధీ డిగ్రీ, పీజీ కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. ఖోఖోలో వినీత ప్రతిభను గుర్తించిన కస్తూరిబా కళాశాల ప్రిన్సిపల్ డా. రాజశ్రీ, ఫిజికల్ డైరెక్టర్ ఎన్‌సీసీ డిపార్టుమెంట్ హెడ్ జయశీల వినీతకు హకీంపేట ఖోఖో కోచ్ దేవపూజ మమత వద్ద కోచింగ్ ఇప్పించారు. అనంతరం నేపాల్‌లో జరిగిన ఇండోనేపాల్ ఇంటర్‌నేషనల్ రూరల్ గేమ్స్‌లో వినీత పాల్గొని బంగారు పతకం సాధించింది. వివిధ రాష్ట్రాలకు చెందిన 12 మంది క్రీడాకారులు పోటీలో పాల్గొనగా వినీత ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని దక్కించుకుంది. ఖోఖోలో రాణిస్తున్న వినీతను మాజీ మంత్రి కేటీఆర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్, ఫతేనగర్ డివిజన్ కో ఆర్డినేటర్ సురేందర్ నాయుడు అభినందించారు. త్వరలో థాయ్ లాండ్‌లో జరుగబోయే ఇంటర్నేషనల్ పోటీల్లో గెలిచి బంగారు పథకం సాధించాలన్నారు.



కలెక్టర్ కావాలని ఉంది

నన్ను అభినందించి ఆశీర్వదిస్తున్న పెద్దలకు కృతజ్ఞతలు. నా తల్లితండ్రులు అందించిన ప్రోత్సాహంతోనే నేను ఇంతవరకు రాగలిగాను. హెచ్‌ఏఎల్ సెకండరి స్కూల్ పీఈటీ గుర్జిత్‌సింగ్ నాకు స్ఫూర్తి. ఐఏఎస్ చదివి కలెక్టర్ కావాలన్నది నాల కల. అందుకే పట్టుదలతో చదువుతున్నాను.

- వినీత

వినీత ఆకాంక్షను నెరవేర్చేందుకు కృషి

చదువుతో పాటు ఖోఖోలో మా బిడ్డ ప్రతిభను కనబరచడం ఆనందంగా ఉంది. మాకు, తెలంగాణ రాష్ట్రానికి గుర్తింపు తెస్తున్న వినీత ఆకాంక్షను నెరవేర్చేందుకు ఎన్ని కష్టాలైన పడుతాం. ఆమెను పెద్దలు అభినందించి ఆశీర్వదిస్తుంటే మాకెంతో ఆనందంగా ఉంది.

- వినీత తల్లితండ్రులు (గోపాల్‌నాయక్, శారద)


విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని చదవాలి

హైదర్‌నగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణతో చదివితే ఉన్నత స్థాయికి వెళ్తారని పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వరనగర్ కాలనీలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సేల్స్ ఫోర్స్ మల్టీనేషనల్ కంపెనీ సౌజన్యంతో సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంస్థ ప్రతినిధులు ముందుకొచ్చి తరగతి గదులు నిర్మించడం అభినందనీయమన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం తీర్చిదిద్దుతోందన్నారు. కార్యక్రమంలో సేల్స్‌ఫోర్స్ సంస్థ ప్రతినిధులు వైస్ ప్రెసిడెంట్ సుదీప్, సీనియర్ డైరెక్టర్ శ్రీనివాస్, డైరెక్టర్ చంద్ర సమల్ల, సీనియర్ మేనేజర్ పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.


మహామృత్యుంజయ హోమం నిర్వహిస్తున్న రుత్వికులు

వెంకటేశ్వర-యోగేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు

భెల్‌కాలనీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం, మాసశివరాత్రిని పురస్కరిచుకొని శుక్రవారం భెల్ టౌన్‌షిప్‌లో గల వెంకటేశ్వర-యోగేశ్వరస్వామి దేవస్థానంలోని అన్ని అంతరాలయాల్లో విశేషపూజలు నిర్వహించారు. శ్రీనివాసుడికి సుప్రభాతసేవ, విశేష అభిషేకాలు, తులసి అర్చనలు జరిగాయి. యోగేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాస పూజలు ఘనంగా నిర్వహించారు. దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన హోమగుండం ఎదుట ఏర్పాటు చేసిన మండపంపై శివమూర్తుల ఉత్సవాలను ఉంచి మహామృత్యుంజయ హోమాన్ని యాగనిర్వాహకులు దత్తుశర్మ, సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించగా 108 మంది దంపతులు పాల్గొన్నారు. సాయంత్రం సుగంధపుష్పాలంకరణతో ఏర్పాటు చేసిన మండపంలో స్వామివారి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది.

చెరువులో డంపింగ్.. మూడు ఎక్స్‌కవేటర్లు సీజ్..!

హైదరాబాద్ సిటీ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఖాజాగూడ పెద్ద చెరువులో మట్టి పోస్తోన్న వారిపై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. మూడు ఎక్స్‌కవేటర్లను సీజ్ చేశారు. భాగ్యనగర్ గ్యాస్ పైపులైన్ నిర్మాణం కోసం తవ్విన మట్టిని దగ్గర్లోని చెరువులో పోస్తున్నట్టు గుర్తించారు. 27వ తేదీన రాత్రి ఈ విషయం గుర్తించిన హైడ్రా బృందం వాహనాలను పట్టుకుంది. మరునాడు జీహెచ్‌ఎంసీలోని ఇరిగేషన్ విభాగం అధికారులు రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్యాస్ పైపులైన్ పనులు పర్యవేక్షిస్తోన్న కిరణ్‌పై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

8.749 కిలోల గంజాయి స్వాధీనం

పేట్‌బషీరాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): గంజాయి సరఫరాచేస్తున్న ఇద్దరు వ్యక్తులను మేడ్చల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 8 కిలోల 749 గ్రాముల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ అధికారి షెక్ ఫయాజుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. మచిలీపట్నం పెద్ద పూలింగపాడుకు చెందిన బలగం నాగరాజు(33), అదేప్రాంతం జలాల్‌పేటకు చెందిన బలగం అన్వేష్(32) మచిలీపట్నం నుంచి గంజాయిని అక్రమంగా హైదరాబాద్‌కు తరలించారు. కూకట్‌పల్లికి చెందిన రఫీకి సరఫరా చేసేందుకు సుచిత్ర చౌరస్తాలో వేచి ఉన్నారు. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు వారిద్దరినీ అదుపులోకి తీసుకుని గంజాయి, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులిద్దరినీ రిమాండ్‌కు తరలించారు. రఫీ పరారీలో ఉన్నాడు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ కె. మాధవయ్య, సబ్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్స్ వెంకటేశ్వరావు, సత్తార్, కానిస్టేబుల్ సంజయ్ పాల్గొన్నారు.

న్యూశివాలయనగర్‌లో..

రోడ్లపై 'మురుగు' ప్రవాహం

- పొంగుతున్న మ్యాన్‌హోల్స్
- పట్టించుకోని అధికారులు
- వాహనదారులు, ప్రజల ఇబ్బంది

షాపూర్‌నగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): అధికారుల నిర్లక్ష్యం, సిబ్బంది పట్టీపట్టనట్లు వ్యవహరించడంతో కాలనీలు, బస్తీల్లోని రోడ్లు అధ్వానంగా తయారవుతున్నాయి. డ్రైనేజీలు పొంగి మురుగునీరు రోడ్లపై పారుతుండడంతో దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం డివిజన్ పరిధిలో గల న్యూశివాలయనగర్‌లో మ్యాన్‌హోల్స్ పొంగి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది. కాలనీ ప్రధాన రహదారికి పక్కనే ఉన్న రోడ్డులో నిత్యం మురుగునీరు పారుతుండడంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ రోడ్డుపక్కనే పాఠశాల, గుడి ఉండడంతో దుర్వాసనను భరించలేక భక్తులు, విద్యార్థులు అవస్థపడుతున్నారు. రోడ్డుపై మురుగు నీరు పారకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


సూరారం న్యూ శివాలయనగర్‌లో రోడ్లపై పారుతున్న మురుగు నీరు

సమస్యను పరిష్కరించడం లేదు



చాలా రోజుల నుంచి మురుగునీరు రోడ్లపై పారుతోంది. గుడి, బడికి వచ్చే భక్తులు, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యను పరిష్కరించడం లేదు.

- వెంకటేష్, న్యూ శివాలయనగర్

దుర్వాసనను భరించలేకపోతున్నాం



మురుగునీరు రోడ్లపై పారుతుండడంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతోంది. వాహనదారులు వేగంగా వెళ్తుండడంతో మురుగునీరు పాదచారులపై పడుతోంది. దుర్వాసనను భరించలేకపోతున్నాం. దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు.

- రవీందర్‌రెడ్డి, స్థానికుడు


పాలకూర సాగును అడిగి తెలుసుకుంటున్న రువేన్ అజార్ దంపతులు

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీని సందర్శించిన ఇజ్రాయెల్ రాయబారి

పేట్‌బషీరాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల గ్రామంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీని ఇజ్రాయెల్ దేశరాయబారి రువేన్ అజార్, రాచల్ అజార్ దంపతులు శుక్రవారం సందర్శించారు. ఈ సెంటర్‌లో సాగుచేస్తున్న పాలీహౌస్, హైటెక్ నర్సరీలు, కూరగాయల గురించి ఉద్యానవనశాఖ సంయుక్త సంచాలకులు రామలక్ష్మి, పట్టుపరిశ్రమ సంచాలకులు యాస్మిన్‌బాషాను అడిగి తెలుసుకున్నారు. కోరమాండల్ గ్రోమోర్ సాయిల్ క్లినిక్‌ను సందర్శించారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు అహ్మద్, జితేందర్, రామకృష్ణ, శృతి, వేణుగోపాల్, కోరమాండల్ సీనియర్ మేనేజర్ ప్రసాద్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

కలుషిత ఆహారం అడ్డుకట్టకు ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్

మేడ్చల్ ప్రతినిధి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కలుషిత ఆహారానికి అడ్డుకట్ట వేసేందుకు ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌ను నియమించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టీమ్ సభ్యులందరూ సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. టీమ్ లీడర్‌గా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, సభ్యులుగా డీఎంహెచ్‌ఓ రఘునాథస్వామి, ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్ జగన్నాథం, డీసీహెచ్‌ఎస్ సునీత, డీఈఓ విజయకుమారి, డీసీఓ రజనీకాంత్, సామాజిక సంక్షేమాధికారి వినోద్‌కుమార్, ఫుడ్‌సేఫ్టీ అధికారి మల్లీశ్వరి ఉంటారు.

'ఆలయాల అభివృద్ధికి దాతలు సహకరించాలి'

పేట్‌బషీరాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆలయాల అభివృద్ధితో ప్రశాంతత లభిస్తుందని బీజేపీ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు ఎస్. మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పంచశీల కాలనీ నాగదేవత ఆలయ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆలయాల అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నందనం దివాకర్, రమణారెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.



ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన బీజేపీ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి మల్లారెడ్డి

ఆకట్టుకుంటున్న ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్

జీడిమెట్ల, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జేఐఏ (జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్) ఆధ్వర్యంలో జీడిమెట్ల పారిశ్రామికవాడలో ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంటోంది. 120 స్టాల్స్ ఏర్పాటు చేశారు. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన పారిశ్రామిక ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి వివిధ ప్రాంతాల నుంచి పారిశ్రామికవేత్తలు తరలివస్తున్నారు. ఈనెల 30వ తేదీ వరకు ఎగ్జిబిషన్ కొనసాగనుంది. బీజేపీ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ ఎస్. మల్లారెడ్డి ఎగ్జిబిషన్‌ను శుక్రవారం సందర్శించారు. ఇలాంటి ఎగ్జిబిషన్‌లను ప్రతి ఏడాది నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో జేఐఏ అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాయికిషోర్, ఇందుకూరి భాస్కర్‌రావు, అశోక్‌రెడ్డి, గంధం కుమారస్వామి, భీమరాజు పాల్గొన్నారు.


రోడ్డుపై పారుతున్న తాగునీరు

వాల్వ్ లీకేజీ.. తాగునీరు వృథా

పేట్‌బషీరాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ గ్రామం పశువుల ఆస్పత్రి ఎదుట ప్రధాన రహదారిలో వాల్వ్ లీకవడంతో తాగునీరు వృథాగా పోతోంది. 20 రోజుల నుంచి ఇలా జరుగుతోందని స్థానికులు అంటున్నారు. తాగునీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సాయిబాబానగర్‌లో మహాపడి పూజ

జీడిమెట్ల, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): సుభాష్ నగర్ డివిజన్ సాయిబాబానగర్‌లో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గుంజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం అయ్యప్ప మహాపడి పూజ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తుల భజన గీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ పెండ్లి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లాపరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్‌రెడ్డి, కృష్ణాగౌడ్, రమేష్ మంజుల్కర్, వీరేష్‌గుప్తా, నాగరాజు, కె. శంకర్, వాణి, సదానంద పాల్గొన్నారు.


మహాపడి పూజలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

శబరిమల తరలిన స్వాములు

గాజులరామారం డివిజన్ మెట్‌కానిగూడ, ఆదర్శనగర్‌కు చెంది అయ్యప్ప స్వాములు మెట్‌కానిగూడ ప్రధాన రహదారిలో గల హనుమాన్ దేవాలయంలో గురుస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం పూజలు నిర్వహించారు. అనంతరం ఇరుముడితో శబరిమల బయలుదేరారు.

- షాపూర్‌నగర్, ఆంధ్రజ్యోతి



తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన

మహోన్నత నాయకుడు కేసీఆర్


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, చిత్రంలో స్వామిగౌడ్, ఎమ్మెల్యేలు వివేక్, మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు

దుండిగల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ అన్నారు. గండిమైసమ్మ చౌరస్తాలోని బీఆర్‌ఎస్ మేడ్చల్ జిల్లా కార్యాలయంలో దీక్షా దివస్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ చచ్చుడో అనే నినాదంతో అన్ని వర్గాల ప్రజలను ఏకం చేస్తూ, నవంబరు 29, 2009న ఆమరణ దీక్ష ప్రారంభించిన రోజును దీక్షా దివస్‌గా నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర సాధన కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, బీఆర్‌ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ తెలంగాణ తల్లి విగ్రహంతోపాటు అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి వారి త్యాగాలను స్మరించుకున్నారు. అనంతర కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. కేసీఆర్ వ్యక్తి కాదు, చరిత్ర అని అన్నారు. కేసీఆర్ పాలనలో కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా రాష్ట్రంలోని పట్టణాలు, గ్రామాల్లో జలసిరులు నింపారన్నారు. హైదరాబాద్‌ను ఎంతో అభివృద్ధి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్‌ఎస్‌కు మద్దతు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు, మేయర్‌లు, మునిసిపల్ చైర్మన్‌లు, కౌన్సిలర్‌లు, డివిజన్‌ల అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్


దీక్షా దివస్‌కు హాజరైన బీఆర్‌ఎస్ శ్రేణులు

8.749 కిలోల గంజాయి స్వాధీనం

సరఫరా చేస్తున్న ఇద్దరి అరెస్ట్

పేట్‌బషీరాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): గంజాయి సరఫరాచేస్తున్న ఇద్దరు వ్యక్తులను మేడ్చల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 8 కిలోల 749 గ్రాముల గంజాయి, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ అధికారి షెక్ ఫయాజుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. మచిలీపట్నం పెద్దపూలింగపాడుకు చెందిన బలగం నాగరాజు(33), అదేప్రాంతం జలాల్‌పేటకు చెందిన బలగం అన్వేష్(32) మచిలీపట్నం నుంచి గంజాయిని అక్రమంగా హైదరాబాద్‌కు తరలించారు. కూకట్‌పల్లికి చెందిన రఫీకి సరఫరా చేసేందుకు సుచిత్ర చౌరస్తాలో వేచి ఉన్నారు. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు వారిద్దరినీ అదుపులోకి తీసుకుని గంజాయి, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులిద్దరినీ రిమాండ్‌కు తరలించారు. రఫీ పరారీలో ఉన్నాడు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె. మాధవయ్య, సబ్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్స్ వెంకటేశ్వరావు, సత్తార్, కానిస్టేబుల్ సంజయ్ పాల్గొన్నారు.


అరెస్ట్ చేసిన నిందితులు (కూర్చున్నవారు), స్వాధీనం చేసుకున్న గంజాయి

మురికి కూపంగా బతుకమ్మ కుంట

- పేరుకుపోతున్న గుర్రపు డెక్క
- చికెన్, మటన్ వ్యర్థాలు అందులోనే..

గాజులరామారం నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం గ్రామంలోని బతుకమ్మ కుంటలో గుర్రపు డెక్క పేరుకుపోతోంది. ఉషాముళ్లపూడి ఆస్పత్రి సమీపంలోగల చుట్టుపక్కల కాలనీలో నుంచి మురుగునీరు కుంటలోకి చేరడంతో దుర్వాసన వస్తోంది. బతుకమ్మ పండగ సమయంలో అధికారులు కుంటను సుందరీకరించి తరువాత దాని గురించి పట్టించుకోవడం లేదు. సమీప కాలనీల వాసులు కొందరు చెత్తాచెదారాన్ని కుంటలోనే వేస్తున్నారు. చికెన్, మటన్ షాపుల వారు వ్యర్థాలను బతుకమ్మకుంట లోనే పడేస్తున్నారు. కుంటలో నుంచి వస్తున్న దుర్వాసనతో ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బతుకమ్మకుంటను సుందరీకరించాలని, మురుగు నీరు చేరకుండా, వ్యర్థాలను అందులో వేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని గాజులరామారం ప్రజలు కోరుతున్నారు.


బతుకమ్మకుంటలో గుర్రపు డెక్క

చిరుధాన్యాలతో అధిక లాభాలు

రాజేంద్రనగర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): చిరుధాన్యాలను పండించడంలో రైతులు మెలకువలు పాటించాలని, వాటిని ప్రాసెస్ చేసి వివిధ రకాల ఆహార పదార్థాలుగా విక్రయిస్తే అధిక లాభాలు వస్తాయని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ (ఐఐఎంఆర్) డైరెక్టర్ డాక్టర్ టి.తారా సత్యవతి అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన 44 మంది రైతులకు రాజేంద్రనగర్‌లోని ఐఐఎంఆర్‌లో గురు, శుక్రవారాల్లో శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో ఉత్తరప్రదేశ్‌లో ఏ రకం చిరుధాన్యాలు పండించాలి, వాటిని ఎక్కడ అమ్మాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాలు పండించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళ్లి చూపించారు. శాస్త్రవేత్తలు ఎ.శ్రీనివాస్, సంగప్ప, సేవానాయక్, అసిస్టెంట్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ మహేష్‌కుమార్ పాల్గొన్నారు.


యూపీ రైతులతో మాట్లాడుతున్న డాక్టర్ తారా సత్యవతి

విజయోత్సవాలు కాదు..

విద్యార్థుల చావులపై దృష్టి పెట్టండి

- ఆర్. కృష్ణయ్య డిమాండ్

బర్కత్‌పుర, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన విజయోత్సవాలు కాదు.. విద్యార్థుల చావులపై ప్రభుత్వం దృష్టిపెట్టాలని మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో ఫీజుల పోరు కార్యక్రమం నిర్వహించారు. ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తివేస్తే ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తామని, పాలనను స్తంభింపజేస్తామని హెచ్చరించారు. సమావేశంలో బీసీ సంఘాల నేతలు గుజ్జ సత్యం, నీల వెంకటేష్, నందగోపాల్, మోది రాందేవ్, మల్లేష్ యాదవ్, పగిళ్ల సతీష్ పాల్గొన్నారు.

రౌడీషీటర్‌కు ఐదేళ్ల జైలు

బంజారాహిల్స్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో అక్కాచెల్లెళ్లతో అసభ్యంగా ప్రవర్తించిన రౌడీషీటర్‌కు న్యాయస్థానం ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 10 వేల జరిమానా విధించింది. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బాలిక తన సోదరి, తల్లితో కలిసి నివసిస్తోంది. 2019 మే 26 అక్కాచెల్లెళ్లు తన స్నేహితురాలి ఇంట్లో ఉండగా రౌడీషీటర్ కొడాలి లక్ష్మణ్ అలియాస్ లచిల్ మద్యం మత్తులో అసభ్యంగా ప్రవర్తించాడు. బాలిక విషయాన్ని తల్లికి చెప్పేందుకు ఫోన్ చేస్తుండగా దాన్ని లాక్కొని పగులగొట్టి, కడుపుపై కొట్టాడు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఆమె సోదరిపై సైతం చేయిచేసుకున్నాడు. బాలిక రహ్మత్‌నగర్‌లో అప్పటి ఔట్‌పోస్టుకెళ్లి ఫిర్యాదు చేసింది. ఎస్ఐ రామకృష్ణ రౌడీషీటర్‌పై పోక్సోతోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కోర్టులో చార్జీషీట్ దాఖలు చేశారు. శుక్రవారం కేసును విచారించిన న్యాయస్థానం నిందితుడికి ఐదేళ్ల జైలుశిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు చెప్పింది.


మాట్లాడుతున్న సీఐ నర్సింహ

నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలి : సీఐ

జీడిమెట్ల, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని జగద్గిరిగుట్ట సీఐ కేతూరి నర్సింహ కోరారు. గురువారం రాత్రి వాంబే కాలనీవాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. గంజాయి, డ్రగ్స్, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీనికి స్పందించిన కాలనీవాసులు 20 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు. కార్యక్రమంలో ఎస్ఐ శంకర్, నాయకుడు దాసు తదితరులు పాల్గొన్నారు.


వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ పోలీసులు

నంబర్‌ప్లేట్ లేని వాహనాలకు జరిమానా

- జీడిమెట్ల, అల్వాల్‌లో ట్రాఫిక్ పోలీస్‌ల స్పెషల్ డ్రైవ్

పేట్‌బషీరాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, నంబర్‌ప్లేట్‌లేని వాహనాలపై జీడిమెట్ల, అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ల పరిధుల్లో పోలీసులు శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలకు జరిమానా విధించారు. నంబర్ ప్లేట్ లేకుండా రాంగ్ రూట్లో వాహనాలను నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నంబర్ ప్లేట్ లేని వాహనం రెండోసారి పట్టుబడితే అదనపు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. వాహనదారులు అన్ని పత్రాలను దగ్గర ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐలు శ్రీనివాస్, నాగరాజు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.


సబ్ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆకుల సతీష్ తదితరులు

ప్రైవేట్ భూములను వక్ఫ్‌బోర్డు భూములనడం అన్యాయం

దుండిగల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ భూములను వక్ఫ్‌బోర్డు భూములంటూ నిషేధిత జాబితాలో పెట్టడం అన్యాయమని బీజేపీ నాయకుడు ఆకుల సతీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దుండిగల్, కొంపల్లి, నాగులూరు ప్రాంతాల్లో వక్ఫ్‌బోర్డుకు 244 ఎకరాల భూమి ఉంది. 2116 ఎకరాల ప్రైవేట్ భూములు చట్టవిరద్ధంగా నిషేధిత జాబితాల్లో పెట్టడాన్ని నిరసిస్తూ కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రా, దుండిగల్ ఎమ్మార్వోకి నాయకులతో కలిసి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఆ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కోరారు. కార్యక్రమంలో చందు, అరుణ్‌రావు, శ్యాంకుమార్‌రెడ్డి, మహేందర్, ఈశ్వర్‌రెడ్డి, కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.